RNI-TELTEL/2017/72695

21 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్ ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :198 వెల:3 రూ/- www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేం వ్యతిరేకం

అసదుద్దీన్ సహా... మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేసిన మరో ఎంపీ !



- ఓటింగ్ సమయంలో లోక్ సభలో 456 మంది ఎంపీలు
- బిల్లును వ్యతిరేకించిన మజ్లిస్ పార్టీ ఎంపీలు
- వ్యతిరేకంగా ఓటేసిన వారిలో ఔరంగాబాద్ ఎంపీ ఇంతియాజ్ జలీల్ కూడా

వివరాలు 2లో..

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు లోక్ సభ ఆమోదం



- బిల్లుకు అనుకూలంగా 454 ఓట్లు
- మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఇద్దరు సభ్యుల ఓటు
- ఎలక్ట్రానిక్ విధానంలో సాంకేతిక సమస్య
- స్లిప్పులు పంచి ఓటింగ్ నిర్వహణ

వివరాలు 2లో..

## దమ్ముంటే మీ సీట్లను త్యాగం చేయండి

### కేటీఆర్‌కు షర్మిల సవాల్

తన సీటు పోయినా బాధపడనన్న కేటీఆర్ కు షర్మిల సవాల్

బీఆర్ఎస్ సీట్లలో మహిళలకు 33 శాతం ఇవ్వాలని షర్మిల డిమాండ్

మహిళలపై మీకు ప్రేమ లేదని విమర్శ

సిరిసిల్ల, గజ్వేల్, సిద్ధిపేట స్థానాలను త్యాగం చేయాలని డిమాండ్




హైదరాబాద్(శుభ తెలంగాణ): మహిళా రిజర్వేషన్ బిల్లుపై మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల. ఒకవేళ మహిళా రిజర్వేషన్ వల్ల తన ఎమ్మెల్యే సీటు (సిరిసిల్ల) పోయినా బాధపడనన్న కేటీఆర్ వ్యాఖ్యలకు వైఎస్ షర్మిల ట్విట్టర్ లో కౌంటర్ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలయ్యేదాక ఎదురుచూడటం ఎందుకు..?ఈ ఎన్నికల్లోనే సీటు త్యాగం చేసి ఒక మహిళకు అవకాశం ఇవ్వండి. మిమ్మల్ని అడ్డుకునేది ఎవరు..? అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీ ప్రకటిం చిన సీట్లలో మహిళలకు 33 శాతం తక్షణమే అమలు చేసి చూపించండి అని మంత్రి కేటీఆర్ కు సవాల్ విసిరారు వైఎస్ షర్మిల. బిల్లుతో సంబంధం లేకుండా మహిళలకు సమాన అవకాశాలు కల్పించిన రాష్ట్రంగా తెలంగాణను ఆదర్శంగా నిలపండి అని కోరారు.శ్రీకాంత చారి తల్లి ఓడిపోతే ఆమెకు ఏ పదవి ఇవ్వలేదని, కవిత ఓడిపోతే మాత్రం కేసీఆర్ బిడ్డ కాబట్టి ఆమెకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని ట్వీట్ చేశారు. దమ్ముంటే మీ సీట్లను ఇప్పుడే త్యాగం చేయండి అని సవాల్ విసిరారు.

## ఓవర్ టు ఢిల్లీ..

### కాంగ్రెస్ హైకమాండ్ కు అభ్యర్థుల జాబితా

త్వరలో కాంగ్రెస్ ఫస్ట్ లిస్ట్ రిలీజ్

35 సెగ్మెంట్లలో దాదాపు పేర్లు ఖరారు?

70 చోట్ల టికెట్ కోసం ఇద్దరు, ముగ్గురు పోటీ!




హైదరాబాద్(శుభ తెలంగాణ): కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారుకు కసరత్తు కొనసాగు తోంది. దాదాపు 35 మంది పేర్లతో కూడిన మొదటి జాబితాను ఏర్పాటు చేసేం దుకు సన్నాహాలు సాగుతున్నా యి. స్క్రీనింగ్ కమిటీ దాదాపు 35 చోట్ల అభ్యర్థులను ఫైనల్ చేసినట్టు తెలు స్తోంది. వారి పేర్లను కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీకి పంపనుంది. అక్కడ ఫైనల్ అయిన జాబితాను ప్రకటించ నున్నట్టు సమాచారం. 70 నియోజకవ ర్గాల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఈ సెగ్మెంట్లలో ఇద్దరు నుంచి ముగ్గురు అభ్యర్థులు టికెట్ల కోసం పోటీ పడుతున్నారు. ఈ సెగ్మెంట్లనూ ఓ కొలిక్కి తెచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. మహిళా బిల్లు నేపథ్యంలో ఢిల్లీలోనే ఉన్న కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సభ్యులు ఇవాళ, రేపు అక్కడే భేటీ అయి తొలి జాబితాను ఫైనల్ చేస్తారని తెలుస్తోంది. ఈ నెల 6న స్క్రీనింగ్ కమిటీ తొలి సమావేశం హైదరాబాద్ లో జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పలు అంశాలు చర్చకు వచ్చాయి. ప్రధానంగా బీసీలకు టికెట్ల కేటాయింపు, మిగతా కులాలకు అవకాశం కల్పించడంపై చర్చ జరిగింది. దీంతో చాలా సెగ్మెంట్లపై చర్చించాల్సి ఉంది. ముఖ్యనేతల నియోజకవర్గాలు ఫైనల్ అయినా.. ఇద్దరు, ముగ్గురు దాదాపు 70 సెగ్మెంట్లలో అభ్యర్థులను ఫైనల్ చేయడం కత్తిమీద సాములా మారనుంది.

వివరాలు 2లో..

## భారత్‌తో వివాదం.. కెనడాకు నిప్పుతో చెలగాటమే!

భారత్‌పై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణలతో అంతర్జాతీయంగా ఆందోళన

వివరాలు 2లో..

ట్రూడోపై అమెరికా నిపుణుల విమర్శలు

భారత్‌తో వివాదం నిప్పుతో చెలగాటమని వ్యాఖ్య

ఈ వివాదంలో అమెరికా జోక్యం చేసుకోకూడదని సూచన



హైదరాబాద్(శుభ తెలంగాణ): కెనడాలో ఖలిస్థానీ మద్దతుదారుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉండొచ్చంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య పెను దూమారం రేపాయి. ఈ ఆరోపణలపై అంతర్జాతీయంగా కూడా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ వివాదంపై అమెరికా మేధోమధన సంస్థ హడ్సన్ ఇన్‌స్టిట్యూట్ వేదికగా అంత్జాతీయ వ్యవహారాల నిపుణుల చర్చ కార్యక్రమం జరిగింది.



## నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### బైక్ ను ఢీకొన్న కారు.. ఐదుగురు మృతి

హైదరాబాద్(శుభ తెలంగాణ): నల్లగొండ జిల్లాలో బుధవారం (సెప్టెం బర్ 20న) ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలం నర్సర్లపల్లి వద్ద సాయంత్రం కారు అదుపు తప్పి బైకును

వివరాలు 2లో..

## వివేకా హత్య కేసు: వైఎస్ భాస్కరరెడ్డికి ఎస్కార్ట్‌తో కూడిన బెయిల్!

అనారోగ్య కారణాల దృష్ట్యా బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన భాస్కరరెడ్డి

సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 3 వరకు ఎస్కార్ట్ బెయిల్ మంజూరు

ఎస్కార్ట్‌లో భాగంగా ఆయన వెంట ముగ్గురు పోలీసులు, ఓ వెహికిల్



హైదరాబాద్(శుభ తెలంగాణ): వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైఎస్ భాస్కరరెడ్డికి ఎస్కార్ట్‌తో కూడిన బెయిల్ మంజూరయింది. అనారోగ్య కారణాల దృష్ట్యా తనకు బెయిల్ ఇవ్వాలని సీబీఐ కోర్టును ఆయన ఆశ్రయించారు. ఆయన

వివరాలు 2లో..

## డొనాల్డ్ ట్రంప్ మరణించారంటూ కొడుకు ఎక్స్ ఖాతా నుంచి పోస్ట్.. కలకలం

తన తండ్రి మృతి చెందారంటూ పెద్ద కొడుకు ఎక్స్ ఖాతా వేదికగా పోస్ట్

ట్రంప్ జూనియర్ ఖాతా హ్యాక్‌కు గురైనట్లు గుర్తింపు

తాను మరణించినట్లుగా జరిగిన ప్రచారాన్ని ఖండించిన మాజీ అధ్యక్షుడు



హైదరాబాద్(శుభ తెలంగాణ): అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మృతి చెందా రంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ కలకలం రేపింది. ట్రంప్ తనయుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ సోషల్ మీడియా ఖాతా నుంచి ఈ పోస్ట్ రావడం గమనార్హం. అయితే ట్రంప్ జూనియర్

వివరాలు 2లో..

## వచ్చే లోక్ సభ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ వర్తించదు

- 2024 ఎన్నికల తర్వాత జనాభా లెక్కలు, డీలిమిటేషన్ చేపడతామని వెల్లడి
- 2029లో మహిళా రిజర్వేషన్ బిల్లు వర్తిస్తుందని వెల్లడి
- మహిళా సాధికారత కొన్ని పార్టీలకు రాజకీయ అజెండా అని ఆగ్రహం
- బీజేపీకి మహిళా సాధికారత రాజకీయ అజెండా కాదని స్పష్టీకరణ



హైదరాబాద్(శుభ తెలంగాణ): రానున్న లోక్ సభ ఎన్నికల సమయంలో మహిళా రిజర్వేషన్ వర్తించదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నిన్న లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.

వివరాలు 2లో..

## మహిళా రిజర్వేషన్ బిల్లును స్వాగతిస్తున్నా, నా సీటు పోయినా సరే



మాదాపూర్‌లో ఇంటర్నేషనల్ టెక్‌పార్క్‌ను ప్రారంభించిన మంత్రి కేటీఆర్

మహిళా రిజర్వేషన్ బిల్లును సంపూర్ణంగా స్వాగతిస్తున్నట్టు వెల్లడి

రిజర్వేషన్‌లో భాగంగా తన సీటుపోయినా లెక్కచేయనని స్పష్టీకరణ

హైదరాబాద్(శుభ తెలంగాణ): మహిళా రిజర్వేషన్ బిల్లుపై మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ లో మహి ళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ జరుగుతోందని..బిల్లును తాము స్వాగతిస్తున్నాని చెప్పారు. ఒక వేళ మహిళా రిజర్వేషన్లో తన సీటు పోయినా బాధపడబోనన్నారు. ఎక్కువ మంది మహిళా లీడర్లు రావాలన్నారు. మన జీవితాలు చాలా చిన్నవని.. తన పాత్ర తాను పోషించానని చెప్పారు. హైదరాబాద్ లోని మాదాపూర్ లో ఇంటర్నేషనల్ టెక్ పార్క్ ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రపంచానికే వ్యాక్సిన్లు ఉత్పత్తి చేసే స్థాయికి హైదరాబాద్ చేరుకుందని..

వివరాలు 2లో..

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
గురువారం | మేడ్చల్
21 సెప్టెంబర్ 2023
www.subhatelangana.in



# ఓవర్ టు ఢిల్లీ..

- మొదటి పేజి తరువాయి
ఈ నియోజకవర్గాల్లో సామాజిక సమీకరణాలు, సీనియార్టీ, గెలుపు అవకాశాలు పరిగణనలోకి తీసుకొని ఫైనల్ చేయాల్సి ఉంటుందని కాంగ్రెస్ ముఖ్యనేత ఒకరు తెలిపారు. స్క్రీనింగ్ కమిటీ ఫైనల్ చేసిన జాబితాను 16 మంది సభ్యులున్న కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘానికి పంపుతారు. ఆ కమిటీలో రాష్ట్రం నుంచి నల్లగొండ ఎంపీ, పీసీసీ మాజీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సభ్యుడిగా ఉన్న విషయం తెలిసిందే. అక్కడ చర్చ జరిగాక ఏఐసీసీ మొదటి జాబితాను రిలీజ్ చేస్తుంది. ఈ వారంలో కాంగ్రెస్ ఫస్ట్ లిస్ట్ రిలీజ్ అయ్యే అవకాశాలున్నాయి.

అగ్రనేతల వద్దకు ఆశావహుల క్యూ

టికెట్లు ఆశిస్తున్న వారు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల వద్దకు క్యూ కడుతున్నారు. తమ తమ చానల్స్ ద్వారా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఏఐసీసీ ముఖ్యనేతలను సంప్రదిస్తూ ఎలాగైనా తనకు టికెట్ వచ్చేలా చూడాలని వేడుకుంటున్నారు. కొందరు కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ను కలిసేందుకు బెంగళూరుకు పరుగులు తీస్తున్నారు. బీసీ నేతలు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ బీవీ హరిప్రసాద్ ద్వారా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇటీవల సీడబ్ల్యూసీ సభ్యుడిగా నియమితులైన రఘువీరా రెడ్డి ద్వారా కొందరు పైరవీలు ప్రారంభించారు. ఇందుకోసం ఏపీ బాట పడుతున్నారు. గతంలో కాంగ్రెస్ రాష్ట్ర ఇన్ చార్జిగా ఉన్న మాణిక్కం ఠాగూర్ ను, దిగ్విజయ్ సింగ్ ను, వీరప్ప మొయిలీని, దిగ్విజయ్ సింగ్ ను కలిసి తమకు టికెట్ వచ్చేలా చూడాలని పలువురు వేడుకుంటున్నట్టు సమాచారం. జైరాం రమేశ్, కొప్పుల రాజా ద్వారా కూడా కొందరు టికెట్ల కోసం ప్రయత్నాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

స్క్రీనింగ్ కమిటీ దాదాపుగా ఖరారు చేసిన పేర్లు ఇవే..?

1. కొడంగల్ :- రేవంత్ రెడ్డి
2. హుజూర్ నగర్ -: ఉత్తమ్ కుమార్ రెడ్డి
3. కోదాడ -: పద్మావతి
4. మధిర : - భట్టి విక్రమార్క
5. మంథని : - శ్రీధర్ బాబు
6. జగిత్యాల : జీవన్ రెడ్డి
7. ములుగు -: సీతక్క
8. భద్రాచలం - పొడెం వీరయ్య
9. సంగారెడ్డి -: జగ్గారెడ్డి
10. నల్గొండ : - కోమటిరెడ్డి వెంకటరెడ్డి
11. అలంపూర్ : - సంపత్ కుమార్
12. నాగార్జునసాగర్- : కుందూరు జైవీర్ రెడ్డి
13. కామారెడ్డి :- షబ్బీర్ అలీ
14. పాలేరు :- తుమ్మల నాగేశ్వరరావు
15. కొత్తగూడెం : - పొంగులేటి శ్రీనివాసరెడ్డి
16. పరిగి : - రామ్మోహన్ రెడ్డి
17. వికారాబాద్ : - గడ్డం ప్రసాద్ కుమార్
18. మహేశ్వరం : - చిగురింత పారిజాత
19. ఆలేరు : - బీర్ల ఐలయ్య
20. ఖైరతాబాద్ : - రోహిన్ రెడ్డి
21. దేవరకొండ -: వద్య రమేష్ నాయక్
22. వేముల వాడ :- ఆది శ్రీనివాస్
23. ధర్మపురి - :లక్ష్మణ్
24. జడ్చర్ల - :అనిరుద్ రెడ్డి
25. హుజూరాబాద్ - :బల్మూర్ వెంకట్
26. నాంపల్లి - :ఫిరోజ్ ఖాన్
27. కోరుట్ల:జువ్వాడి నర్సింగ్ రావు
28. అచ్చంపేట - :వంశీకృష్ణ
29. జహీరాబాద్ - :ఏ. చంద్రశేఖర్
30. ఆందోల్ - :దామోదర రాజనర్సింహా
31. మంచిర్యాల - :ప్రేమ్ సాగర్ రావు
32. కొల్లాపూర్ - :జూపల్లి కృష్ణారావు
33. ఆదిలాబాద్: - కంది శ్రీనివాస్ రెడ్డి
34. వరంగల్ ఈస్ట్ -: కొండా సురేఖ
35. భూపాల పల్లి -: గండ్ర సత్యనారాయణ

## స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు...



**అనంతగిరి రూరల్ :**
స్వచ్ఛతా హి సేవ పక్షోత్సవాలలో భాగంగా ఖానాపురం గ్రామంలో పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం మరియు వ్యాసరచన పోటీల నిర్వహించడం జరిగినది. ఇట్టి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అక్షయ్ తేజ, ఉపాధ్యాయులు ఖాసీం, తిరుమల, రాజేశ్వరి, సీతారామయ్య, బిల్ కలెక్టర్ మంగమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది సురేష్ పాల్గొన్నారు.

## ఆఫీస్ నిర్మాణానికి నిధులు సేకరిస్తున్న అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం...



అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ఆఫీస్ నిర్మాణానికి కూలీల వద్ద ఇంటింటికి నిధులు సేకరిస్తున్నారు. ఈ నిర్మాణం ప్రధాన ఉద్దేశ్యం ఒక చోట ఉండి ఏ విధమైన కార్మికుల సమస్యలు వచ్చిన,సమావేశాలు, కార్యకలాపాలు నిర్వహించేందుకు గాను ఈ నిర్మాణం సహకరిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జానయ్య ,రామ కృష్ణ రెడ్డి నారసాని వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు రాపోలు సూర్యనారాయణ,అనంతగిరి మండల అధ్యక్ష, కార్యదర్శులు కొల్లు సుబ్బారావు, కొండమడుగుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులిప్పించేందుకు కృషి.... కె.ఎల్.ఎన్ ప్రసాద్





**అనంతగిరి రూరల్ :** అనంతగిరి మండలం పాలారం గ్రామంలో కొత్త లైసెన్సుల కోసం గీత కార్మికులకు టాపింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది కే ఎల్ ఎన్ ప్రసాద్ పాల్గొని అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులు ఇచ్చేందుకు కృషి చేస్తానని స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ సహకారంతో విద్యుత్ శాఖ మాత్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి సహకారంతో ఎక్సైజ్ శాఖ మాత్యులు వి శ్రీనివాస్ గౌడ్ సహకారంతో అర్హులందరికీ లైసెన్సులు ఇప్పించేందుకు కృషి చేస్తానని కేఎల్ఎన్ తెలిపారు. ఈ సందర్భంగా 75 మంది గీత కార్మికులకు కొత్త లైసెన్సుల కోసం టాపింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై ఏ సత్యనారాయణ సిబ్బంది, ఏఎల్ఎన్ రావు, స్థానిక గౌడ సంఘ నాయకులు మొక్క రమేష్, ఎంపీటీసీ మట్టపల్లి సైదులు, ఉపేందర్, వట్టికూటి ప్రదీప్, మట్టపల్లి శంకర్ బాబు, కొండలు గౌడ్, మట్టపల్లి కృష్ణ, లక్ష్మీ నరసయ్య, పెద్ద ఎత్తున గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఎన్నో ఏళ్ళుగా లైసెన్సుల కోసం ఎదురుచూస్తున్న మాకు ఈ అవకాశం కల్పించినందుకు గౌడ సంఘం నాయకులు కే ఎల్ ఎన్ ప్రసాద్ ను అభినందనలు తెలిపి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేఎల్ఎన్ మాట్లాడుతూ త్వరలో సేఫ్టీ మోకులు కూడా ప్రభుత్వం అందించబోతుందని తెలిపారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కోదాడ మునిసిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ





**కోదాడ :**కోదాడ పట్టణ పరిధిలోని ఆజాద్ నగర్ యువ యూత్ మరియు బాలాజీ నగర్ డ్రైవర్స్ కాలనీ లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలని సందర్శించి గణనాథుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించిన కోదాడ మునిసిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ

ఈ సందర్భంగా వారు విఘ్నేశ్వరుడి దయతో ఎటువంటి విఘ్నాలు కలుగకుండా పట్టణ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో జీవించాలి అని కోరుకున్నారు.

## ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు



చిలుకూరు మండలం లో గల "ఆర్ల గూడెం" లో 'SBI వారి సౌజన్యం తో 'SBI వారి సహకారంతో VIDS వారి నిర్వహణ లో "ఆర్థిక అక్షరాస్యత" అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత వలన కలిగే ప్రయోజనాలు, కుటుంబంలో బడ్జెట్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,బ్యాంకుల్లో పొదుపు చేయటం వల్ల కలిగే ప్రయోజనాలు, అదేవిధంగా బ్యాంకులు అందిస్తున్న వివిధ సేవలు గురించి వివరిస్తూ, బ్యాంకుల్లో పొదుపు చేయడం ద్వారా ఎటువంటి లబ్ధి పొందగలరు, మరియు వివిధ రకాలైనబ్యాంకు పథకాలు, జన్ దన్ యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన,సుకన్య సమృద్ధి యోజన,కిసాన్ క్రెడిట్ కార్డ్,(DIGITAL PAYMENT SYSTEM) ATM,BHIM APP, E-WALLE, MOBILE BANKING,INTERNET BANKING,రూపీ కార్డు వినియోగం,అంబుడ్స్ మన్ పథకం,ఆన్లైన్ మోసాలపై(1930) అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సౌమ్య , గ్రామ సర్పంచ్ మామిడి నాగమణి, మాజీ సర్పంచ్ గంటం వెంకయ్య,మామిడి చిన్న రాములు మరియు CFL%- కోదాడ కౌన్సిలర్స్ చింతకుంట్ల సతీష్ ,చిలుముల అశోక్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు లోక్ సభ ఆమోదం

మహిళా రిజర్వేషన్ బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలిపింది. బిల్లుకు అనుకూలంగా 454 ఓట్లు, వ్యతిరేకంగా 2 ఓట్లు వచ్చాయి. నిన్న దిగువ సభలో ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై ఈ రోజు సుదీర్ఘంగా 8 గంటల పాటు చర్చ సాగింది. బిల్లుపై 60 మంది సభ్యులు మాట్లాడారు. చివర్లో అమిత్ షా బిల్లుపై చర్చకు సమాధానం ఇచ్చారు. కొత్త పార్లమెంట్ భవనంలో ఈ బిల్లును తొలుత ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఆమోదించాలని నిర్ణయించారు. అయితే సాంకేతిక సమస్య కారణంగా ఆ తర్వాత సభ్యులకు స్లిప్పులు ఇచ్చారు. ఎరుపు, ఆకుపచ్చ స్లిప్పులు ఇచ్చి ఓటింగ్ నిర్వహించారు. ఓటింగ్ సమయంలో 456 మంది సభ్యులు ఉన్నారు. ఈ బిల్లు ద్వారా మహిళలకు చట్టసభల్లో (లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీలు) 33 శాతం సీట్లు దక్కుతాయి. అయితే 2024 ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ అమలు కాదు. 2029 ఎన్నికల్లో అమలు కానుంది.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేం వ్యతిరేకం

దశాబ్దాలుగా వేచి చూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు బుధవారం సాయంత్రం లోక్ సభ ఆమోదం తెలిపింది. సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్ నిర్వహించారు. ఓటింగ్ సమయంలో 456 మంది ఎంపీలు ఉండగా, 454 మంది బిల్లుకు అనుకూలంగా, ఇద్దరు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసినవారిలో మజ్లిస్ పార్టీ ఎంపీలు ఉన్నారు. మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఇదే పార్టీకి చెందిన మహారాష్ట్రలోని ఔరంగాబాద్ ఎంపీ సయ్యద్ ఇంతియాజ్ జలీల్ వ్యతిరేకంగా ఓటు వేశారు. 2019లో మజ్లిస్ పార్టీ మహారాష్ట్రలో ఒక స్థానాన్ని గెలుచుకుంది. ఈ బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలపడంతో రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు.

## భారత్‌తో వివాదం.. కెనడాకు నిప్పుతో చెలగాటమే!

- మొదటి పేజి తరువాయి
కార్యక్రమంలో పాల్గొన్న నిపుణులు కెనడా తీరును దుయ్యబట్టారు.
ఖలిస్థానీ ఉద్యమాన్ని లాభార్జనగా చూస్తున్న కొంత మంది చేతుల్లో ట్రూడో కీలుబొమ్మగా మారారని ఈ కార్యక్రమంలో నిపుణులు మండిపడ్డారు. ఖలిస్థానీ నేత హత్యను భారత నిఘావర్గాలకు అంటగడుతూ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని అన్నారు. ఇది ట్రూడోకు దీర్ఘకాలిక రాజకీయ ప్రయోజనాలు చేకూర్చినా నాయకత్వ లక్షణం మాత్రం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివాదంలో అమెరికా జోక్యం చేసుకోరాదని తాము భావిస్తున్నామని తెలిపారు. కెనడా నిప్పుతో చెలగాటమాడుతోందని వ్యాఖ్యానించారు.
ఇక తాజా వివాదంతో అమెరికా పెద్ద ఇరకాటంలో పడింది. సన్నిహిత మిత్రదేశమైన కెనడా ఓవైపు, వ్యూహాత్మక భాగస్వామి భారత్ మరోవైపు ఉండటం అమెరికాకు తలనొప్పిగా మారింది.

## డొనాల్డ్ ట్రంప్ మరణించారంటూ కొడుకు ఎక్స్ ఖాతా నుంచి పోస్ట్.. కలకలం

- మొదటి పేజి తరువాయి
అకౌంట్ హ్యాక్ అయిందని ఆ తర్వాత తెలిసింది. ఈ రోజు ఉదయం ట్రంప్ పెద్ద కొడుకు ఖాతా నుంచి తన తండ్రి మృతి చెందారంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ వచ్చింది. అంతేకాదు, 2024 ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని కూడా అందులో ఉంది. అయితే ఈ ఖాతా హ్యాక్ అయినట్లు గుర్తించి, ఈ పోస్టును తొలగించారు. ఇందుకు సంబంధించిన స్క్రీన్ షాట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.
తాను మృతి చెందినట్లు సోషల్ మీడియాలో జరుగుతోన్న ప్రచారంపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను బతికే ఉన్నానంటూ మరో సోషల్ మీడియా వేదిక ట్రూత్ వేదిక ద్వారా తెలిపారు.

## వచ్చే లోక్ సభ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ వర్తించదు

- మొదటి పేజి తరువాయి
ఈరోజు సుదీర్ఘంగా ఎనిమిది గంటల పాటు చర్చ సాగింది. బిల్లు అసంపూర్తిగా ఉందని విపక్షాలు అన్నాయి. అరవై మంది సభ్యులు ఈ బిల్లుపై మాట్లాడారు. చివరలో అమిత్ షా బిల్లుపై సమాధానం ఇచ్చారు. 2024 ఎన్నికలు జరగగానే జనాభా లెక్కలు, డీలిమిటేషన్ ప్రక్రియ చేపడతామన్నారు. 2029 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు వర్తిస్తుందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును నాలుగుసార్లు సభలో ప్రవేశపెట్టామని, ఈసారి ఏకగ్రీవంగా ఈ బిల్లుకు మద్దతు తెలపాలని కేంద్ర హోంశాఖ మంత్రి కోరారు. కొన్ని పార్టీలు మహిళా సాధికారతను రాజకీయ అజెండాగా తీసుకొని, ఎన్నికల్లో గెలుపు కోసం ప్రయత్నాలు చేశాయన్నారు. కానీ తమ పార్టీకి, తమ పార్టీ అధినేత నరేంద్రమోదీకి మహిళా సాధికారత రాజకీయ అజెండా కాదన్నారు. కాంగ్రెస్ యాభై ఏళ్ల పాటు దేశాన్ని పాలించిందని, గరీభీ హఠావో నినాదానికే పరిమితమైందన్నారు. బహిరంగ టాయిలెట్స్ వల్ల మన కూతుళ్లు, సోదరీమణులు, తల్లులు ఇబ్బందిపడ్డారన్నారు. మోదీ ప్రభుత్వం వారి సమస్యను అర్థం చేసుకుందన్నారు.

## వివేకా హత్య కేసు: వైఎస్ భాస్కరరెడ్డికి ఎస్కార్ట్‌తో కూడిన బెయిల్!

- మొదటి పేజి తరువాయి
విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సీబీఐ న్యాయస్థానం పన్నెండు రోజుల పాటు ఎస్కార్ట్ బెయిల్ మంజూరు చేసింది. సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకు ఆయన ఎస్కార్ బెయిల్‌పై ఉండనున్నారు.
ఎస్కార్ట్‌లో భాగంగా ఆయన వెంట ముగ్గురు పోలీసులు, ఒక పోలీస్ వెహికిల్ ఉంటాయి. వివేకానందరెడ్డి హత్య కేసులో ఈ ఏడాది ఏప్రిల్ నెలలో భాస్కరరెడ్డిని విచారించిన సీబీఐ ఆయనను అదుపులోకి తీసుకుంది. నాటి నుంచి ఆయన చంచల్ గూడ జైలులో ఉన్నారు. ఆయన మధ్యంతర బెయిల్ కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా, ఎస్కార్ట్ బెయిల్ వచ్చింది.

## నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం బైక్ ను ఢీకొన్న కారు.. ఐదుగురు మృతి

- మొదటి పేజి తరువాయి
ఢీకొట్టింది. ఆ తర్వాత కారు సైతం రోడ్డుపై పల్టీలు కొట్టి రోడ్డు పక్కన పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు దుర్మరణం చెందారు. బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురితో పాటు కారులో ఉన్న మరో ఇద్దరు సైతం ప్రాణాలు కోల్పోయారు.
గాయపడ్డ వారిని దేవరకొండ ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకులు మద్దిమడుగు ప్రసాద్, అక్షయ్ చనిపోయారు. విషయం తెలియగానే పోలీసులు ఘటనాస్థలానికి వెళ్లారు. కేసు నమోదు చేసుకుని.. అన్ని కోణాల్లోనూ పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లును స్వాగతిస్తున్నా, నా సీటు పోయినా సరే

- మొదటి పేజి తరువాయి
పెట్టుబడులకు హైదరాబాద్ అనువైన ప్రాంత`మన్నారు. హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు అండగా ఉంటామన్నారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ హబ్ గా మారుతుందన్నారు.

# హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేందర్ రెడ్డికి ఘన సన్మానం

- చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి




**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఇటీవల నియమించబడిన రాజేందర్ రెడ్డిని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి బుధవారం ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టులో రాజేందర్ రెడ్డి కి సన్మాన సభ ఏర్పాటు చేశారు. రంగారెడ్డి పరిధిలోని బార్ అసోసియేషన్ అధ్యక్షులందరినీ సన్మాన సభకు ఆహ్వానించారు. గతంలో రంగారెడ్డి జిల్లా కోర్టులో పనిచేసిన వాకిటి నరసింహారెడ్డికి ఆహ్వానం అందింది. ఆహ్వానం మేరకు రాజేందర్ రెడ్డి సన్మాన సభకు హాజరయ్యారు. హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేందర్ రెడ్డిని పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాకిటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బార్ కౌన్సిల్ చైర్మన్ గా పనిచేసిన రాజేందర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. న్యాయవాద వృత్తిలో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న వ్యక్తి రాజేందర్ రెడ్డి అన్నారు. జూనియర్ న్యాయవాదులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాజేందర్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే లక్ష్యం: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట డివిజన్ పరిధిలోని సత్యా నగర్ కాలనీ నందు కాలనీవాసులచే ఉదయపు నడకలో స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో రోడ్ నెంబర్ 5, 10, 11, 13, 14 నందు ఇంటర్నల్ రోడ్లు నూతన డ్రైనేజ్ మంచినీటి పైప్ లైన్ వేయాలని కోరారు. పార్కు నందు వాకింగ్ ట్రాక్ లైట్స్ నందు చుట్టుపక్కల హోటల్స్ వారు వ్యర్ధాలు వేయడం జరుగుతుందని తెలిపారు. కాలనీ నందు కమ్యూనిటీ హాల్ ఒకటి అంతస్తు నందు కనీస సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యేలు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. మీరు తెలిపిన ప్రతి సమస్య ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నూతన డ్రైన్స్, సబ్ రోడ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాము, వాకింగ్ ట్రాక్ నందు కనీస సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. గ్రేవీ యార్డ్ నందు వ్యర్థపదార్థాలు వేయకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే మా లక్ష్యం అని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు శ్వేతారెడ్డి, మహేష్ రెడ్డి, ఉదయ్, విజయ్, ఇటికల యాదగిరి, నగేష్, పులికంటి వెంకట్, బట్టు అంజయ్య, కాలనీ అధ్యక్షులు మనోహర్ ప్రసాద్ శుక్ల, మల్లికార్జున్ రెడ్డి, రమణ, నాగు, పలువురు నాయకులు, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరుపుకున్న కొత్తల పండుగ



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**గూడూరు మండల కేంద్రంలోని ఆదివాసి కోయ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం పెద్దల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆదివాసి కోయ పెద్దలు ఐలబోయిన వీరయ్య మాట్లాడుతూ ప్రతి ఏటా ఉత్తర కార్తె మొదటి బుధవారం రోజున కోయ సాంస్కృతి సాంప్రదాయాల ప్రకారము పెద్దల పండుగ నిర్వహించుకోవడం జరుగుతుందని ఇది సాంస్కృతి సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దొర పటేళ్లు పొడుగు కృష్ణమూర్తి, చాపల నాగయ్య, వాసం భద్రయ్య, దారం స్వామి, పూణెం సమ్మయ్య, ముయ్యబోయిన వెంకన్న, పెనుక ప్రభాకర్, బత్తుల శ్రీనివాస్, అయిలబోయిన సమ్మక్క, పూణ్యం సుగుణ, వాసం భాగ్యలక్ష్మి, కుల పెద్దలు పాల్గొన్నారు.

# డాక్టర్ ఏఎస్ రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి...

**డాక్టర్ ఏఎస్ రావు,సెప్టెంబర్ 20,(శుభ తెలంగాణ)** పద్మభూషణ్,ఈసీఐఎల్ వ్యవస్థాపకులు డా.ఏ ఎస్ రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈసీ నగర్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి ఏ వి ఎస్ వర్మ కోరారు.డాఏఎస్ రావు109వ జన్మదినం సందర్భంగా ఈ సీ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద గల డాక్టర్ ఏఎస్ రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా హౌసింగ్ సొసైటీ కార్యదర్శి ఏవీఎస్ వర్మ మాట్లాడుతూ డాక్టర్ ఏఎస్ రావు శాస్త్ర విజ్ఞానానికి ఎంతో కృషి చేశారని.ఆయన కృషి ఫలితంగానే ఈసీఐఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ఎంతో అభివృద్ధి చెందాయని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జన్మించిన గ్రామంలోని డాక్టర్ ఏ ఎస్ కూడా జన్మించారని తెలిపారు.అల్లూరి సీతారామరాజు దేశ విముక్తి కోసం పోరాడితే,డాక్టర్ ఏ ఎస్ రావు భారతదేశం స్వయం సమృద్ధి సాధించేందుకు పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో కృషి చేశారని వివరించారు.నేటి తరం విద్యార్థులకు ఎస్ రావు గొప్పతనాన్ని వివరించాలని ఆయన సూచించారు.ఈ



కార్యక్రమంలో ఈ సి నగర్ హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షులు బి బాలయ్య,సొసైటీ కోశాధికారి ఈ బాలయ్య, సొసైటీ మాజీ అధ్యక్షులు కే మురళీకృష్ణ,రిటైర్డ్ ఈ సి ఐ ఎల్ ఉద్యోగి కృష్ణకుమారి గుప్తా,మాజీ కోశాధికారి బిక్షపతి రెడ్డి,మాజీ సొసైటీ డైరెక్టర్ ఆంజనేయులు తదితరులు పాల్గొని డాక్టర్ ఏఎస్ రావు కి నివాళులర్పించారు.

# భాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

ప్రగాఢ సానుభూతి తెలిపిన పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ

**పెద్దవంగర మండల శుభ తెలంగాణ :**బుధవారం రోజున పెద్దవంగర మండలం రామచంద్రు తండా గ్రామంలో పానుగోత్ భాషా అనారోగ్యం కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాలకుర్తి దేవస్థాన చైర్మన్ రామచంద్రయ్య శర్మ ప్రగాఢ సానుభూతి తెలిపి, కార్యకర్త కుటుంబానికి తాను మరియు మంత్రి దయన్న ఎల్లవేళలా అండగా ఉంటామని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ చిలుకమ్మ హేమాని, ఉపసర్పంచ్ జాటోత్ అమల సక్రు నాయక్ , గ్రామ అధ్యక్షుడు జాటోత్ దస్రు నాయక్, మాజీ ఉపసర్పంచ్ సోమాని, నిమ్మల శ్రీను, ముఖ్య నాయకులు



కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# రోడ్లు మరమ్మత్తులు చేయించిన




- కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని జక్కిడి నగర్, శ్రీనివాస కాలనీ, సౌభగ్య నగర్, గాయత్రీ నగర్ బాంక్ కాలనీ, ఏపీఆర్ క్రిస్టల్ ఎవెన్యూ, గాయత్రి నగర్ ఫేస్ 2 కాలనీలో వర్షాల వల్ల రోడ్లన్నీ గతుకులుగా మారి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని గణేష్ నిమజ్జన సమయంలో చాలా ఇబ్బందులు పడతామని కాలనీవాసులు బి.యన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సమాచారం ఇవ్వడంతో స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత వాహనంతో రోడ్లకు మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడంతో వెంటనే రోడ్లకు మరమ్మతులు చేయడం జరిగింది.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా ఎంపీపీ కవిత విజయ్ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి వైసీపీ లక్ష్మారెడ్డి శాలువాతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు పిట్లం మండల పరిషత్ కార్యాలయంలో సన్మానం చేసుకోవడం చాలా సంతోషం పిట్లం మండల ఎంపీపీ కవిత విజయ్ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి వారికి ఎప్పటికీ మేము రుణపడి ఉంటామని సందర్భంగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ పిఆర్టియు మండల అధ్యక్షుడు




నారాయణ మరియు ఉపాధ్యాయులు ఎంపీ ఓ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆర్.టి.ఐ డిపార్ట్మెంట్ అధ్యక్షులుగా తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్ నియామకం



**చౌటుప్పల్ శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆర్టిఐ డిపార్ట్మెంట్ చైర్మన్ పల్ల నరేష్ కుమార్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ ఆర్ టి ఐ డిపార్ట్మెంట్ అధ్యక్షులుగా తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్ ను నియమిస్తూ బుధవారం నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు .తన నియామకానికి సహకరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ,టీపీసీసీ అధికార ప్రతినిధి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి పాల్వాయి స్రవంతి రెడ్డికి , తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డికి, ఆర్టిఐ డిపార్ట్మెంట్ చైర్మన్ పల్ల నరేష్ కుమార్ కు, ఓ బి సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి రవీందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మండల పరిధిలోని ధర్మోజి గూడెం గ్రామంలో మండల పరిషత్ నిధుల నుండి వచ్చిన రెండు లక్షల రూపాయలతో ఆరో వార్డులో చందుపట్ల రాజు ఇంటి నుండి పక్కిరు అంజిరెడ్డి ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు బుధవారం స్థానిక ఎంపిటిసి జెల్లా ఈశ్వరమ్మ వెంకటేశం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నం లావణ్య మల్లేశం, వార్డ్ మెంబర్ పిసాటి బాలమణి,



రామిరెడ్డి, వై శ్రీనివాసచారి ,అంజిరెడ్డి, దామోదర్ రెడ్డి, రజిత, నర్సిరెడ్డి ,మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం మండల వ్యాప్తంగా కొలువుదీరిన గణనాథుడు



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలు గౌరారం రాంపూర్ గౌరారం తండాలో మద్దెలచెరువు బండపల్లి బోల్లక్ పల్లి చిన్న కొడప్ గల్ అన్నారం హస్నాపూర్ చిల్లర్గి సిద్ధాపూర్ కుర్తి తదితర గ్రామాలలో ఆయా మండపాలలో కూడలిలో నవరాత్రులపాటు వివిధ అవతారాలతో కొలువుదీరిన గణనాథుడు ఆయా గ్రామాల్లోని భక్తులు రోజు గణనాథుడికి ప్రొద్దున సాయంత్రం నైవేద్యాలు రోజు కూడా రకంలో నైవేద్యాలు సమర్పిస్తూ పూలమాలలతో సమర్పించి భక్తిశ్రద్ధలతో ఆరాధించి పూజా కార్యక్రమాలు నవరాత్రుల పాటు నిర్వహిస్తూ అంగరంగ వైభవంగా భక్తి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో గణేష్ మండప భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జికి పునఃశంకుస్థాపన..


- బ్రిడ్జి పనులు తొందరగా పూర్తి చేయకపోతే ప్రజలతో ధర్నా చేస్తాం..
- 5వ వార్డ్ కౌన్సిలర్ బోర్ర అనురాధ సురేష్..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ చెక్ పోస్టు నుండి కోహెడ వెళ్ళే మార్గంలో అర్ధాంతరంగా ఆగిపోయిన (చకరి వాగు, చెన్న వాగు) బ్రిడ్జికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పునఃశంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ బోర్ర అనురాధ సురేష్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైన బ్రిడ్జి నిర్మాణం పూర్తికాక అర్ధాంతరంగా అగి పోవడంతో వర్షాలకు ప్రజలు రాకపోకలకు అనేక ఇబ్బందులకు పడ్డారు. వీలైనంత తొందరగా నిధులు మంజూరు చేసి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకపోతే పెద్ద అంబర్పేట్ ప్రజలతో కలిసి ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళ పెళ్లి హుస్సేన్

రిసెప్షన్ వేడుకలలో పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యులు



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**బుధవారము స్థానిక మున్సిపల్ కేంద్రం ఆరో వార్డులో మహబూబాబాద్ జిల్లా నేడు జరిగిన రిసెప్షన్ వేడుకలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మాచర్ల శ్రీనివాస్, వారి నివాస కేంద్రంలో నూతన వధూవరులను ఆశీర్వదించి ఆల్ ది బెస్ట్ అనిచెప్పడంజరిగింది,యాకోబు,ప్రకాష్,ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# అంగన్వాడీలపై నిరంకుశ వైఖరి సరికాదు

- కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీ రెడ్డి

**శుభ తెలంగాణ :**అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం సరికాదని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట అంగన్వాడీ సిబ్బంది చేపట్టిన నిరవధిక దీక్షలు పదవరోజు చేరుకున్నాయి. అంగన్వాడి నిరవధిక దీక్షలకు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్ల తాళాలను పగలగొట్టి సెంటర్లను తెరవడం సరికాదన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని అన్నారు, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన వెంటనే అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తూనం రోజా, కాంగ్రెస్ నాయకులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, మేకల కుమార్, అంగన్వాడి నాయకులు గండి శైలజ, సుకన్య, లలిత, శైలజ మంజుల, సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి.

- గౌరవ వేతనం కాదు కనీస వేతనం అమలు చేయాలి.
- ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం (సి వై ఎస్ ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ బాబు.
- అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టడం సరైనది కాదు.



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న నిరవధిగా సమ్మెకు ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్తి విభాగం సి వై ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు తొర్రూర్ లో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శిబిరానికి చేరుకునీ వారికి మద్దతు తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ బాబు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అమలుకు నోచుకోకుండా చేసిందన్నారు. అంగన్వాడీ టీచర్లు గత పది రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న వారి సమస్యలు పట్టనట్టుగా వ్యవహరించటం రాష్ట్ర ప్రభుత్వానికి తగదు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఉండవు అని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్వాడీ టీచర్లను పర్మినెంట్ చేయకుండా వాళ్లను వేధిస్తున్నారని అని అన్నారు. చాలీచాలని జీతాలతో అంగన్వాడి టీచర్ల జీవితాలు దుర్భరంగా మారాయని వారికి కనీస వేతనం 26,000 అమలు చేయాలని వారి న్యాయబద్ధమైన మిగతా డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని వారి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అంగన్వాడీలు ఒకవైపున సమ్మె నిర్వహిస్తుంటే అంగన్వాడి సెంటర్లపై ప్రభుత్వం ఆ సెంటర్లపై తాళాలు పగలగొట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సి వై ఎస్ ఎస్ తొర్రూరు మండల కన్వీనర్ దారావత్ హరీష్, మండల నాయకులు నితిన్, గణేష్, అవినాష్, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య కారణంగా వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య

- తొర్రూరు సబ్ ఇన్స్పెక్టర్ జగదీష్



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలం, మాటేడు గ్రామానికి చెందిన మృతుడు కొండ్ర సారయ్య %ం/శీ% సోమయ్య, 50 సంవత్సరాలు కులం పెరిక, అను ఇతను గత పది సంవత్సరాల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ చాలా చోట్ల చికిత్స చేయించినప్పటికీ అతనికి నయం కాకపోవడంతో అప్పుడప్పుడు ఫిట్స్ రావడం కొద్దిగా మతిస్థిమితం లేకుండా ఉండడం తన ఆరోగ్య పరిస్థితి గురించి నేను బ్రతకను ఆత్మహత్య చేసుకుంటానని మదన పడుతుండేవాడని అలా ఈరోజు అనగా తేదీ 20/ 9 /2023నాడు మధ్యాహ్నం 12 గంటల సమయంలో వారి వరి పొలం వద్దకు వెళ్లి వస్తానని చెప్పి పెద్ద చెరువు దగ్గర తుమ్మచెట్టుకు ఉరివేసుకొని చనిపోయినాడు ఇతనికి భార్య దుర్గమ్మ, ఒక కుమారుడు, ఒక కుమార్తె, ఉన్నారు. తన భార్య కొండ్ర దుర్గమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతున్నది తొర్రూరు ఎస్ ఐ జగదీష్ తెలిపారు.

# బిజెపి,బిఆర్ఎస్ ల నుండి కాంగ్రెస్ లో చేరికలు.

- అయోధ్య పురం, నాయకపల్లి, గాజులగట్టు కమిటీ అధ్యక్షుల ఎన్నిక.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు వడ్లకొండ దినేష్, తీగలవేణి మాజీ ఉపసర్పంచ్ సోలం సతీష్, చాంద్ పాషా, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి 10 కుటుంబాలు కాంగ్రెస్లో చేరడం జరిగిందని వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగిందని మండల అధ్యక్షులు నూనవత్ రమేష్ నాయక్ తెలిపారు. మండలంలోని అయోధ్యపురం, గాజుల గట్టు, నాయకపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు వేసి అయోధ్యపురం గ్రామ కమిటీ అధ్యక్షులుగా మొగలగాని ప్రభాకర్ గౌడ్, గాజుల గట్టు అధ్యక్షులుగా ఎలికట్టే.వెంకన్న, నాయక పెల్లి అధ్యక్షులు కడారి.శ్రీనివాస్ లోనూ ఎన్నుకున్నట్టు, గ్రామ కార్యదర్శులు, కమిటీలను కూడా ఎన్నుకోవడం జరిగిందని రమేష్ నాయక్ తెలిపారు.మండల పార్టీ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ చంటి స్వామి, మండల సీనియర్ నాయకులు గోపిశెట్టి పెద్ద మల్లయ్య, కంకటి ఉప్పలయ్య, యాదవ రెడ్డి, మండల నాయకులు తండా యాకాంబ్రం, కన్నెబోయిన వెంకన్న, గోపిశెట్టి శ్రీను, కంకటి ముక్తీశ్వర్, ముత్యం రవి గౌడ్, గోపగాని యాదగిరి మరియు గ్రామ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ గూటికి రాజ్ మాన్ సింగ్ తండా కాంగ్రెస్ యువజన నాయకులు



**పెద్దవంగర మండల శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం రాజ్ మాన్ సింగ్ తండాకు చెందిన సర్పంచ్ గుగులోత్ పటేల్ నాయక్ నాయకత్వంలో కాంగ్రెస్ యువజన నాయకులు గుగులోత్ గణేశ్, గుగులోత్ యాకన్న, గుగులోత్ యాకన్నలతోపాటు మరికొందరు ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారికి గులాబీ కండువాలు కప్పి, బిఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ, నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి కి ఆకర్షితులమై తాము ఈ పార్టీలో చేరుతున్నట్లు వారు చెప్పారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి విజయం కోసం కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూక్యా బాలకృష్ణ, గుగులోత్ సుధాకర్, గుగులోత్ నరేశ్, గుగులోత్ సుమన్, జాటోత్ సుమన్, గుగులోత్ రాజ్‌కుమార్, జాటోత్ సందీప్ తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి సంఘాలతో చర్చలు జరిపి మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.

- అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ తొర్రరు సెక్టార్ అధ్యక్షురాలు గండి శైలజ.
- చెవుల్లో పువ్వులతో అంగన్వాడీల 10వ రోజు వినూత్న నిరసన.



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ తో చర్చలు జరిపి మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తొర్రూరు సెక్టార్ అధ్యక్షురాలు గండి శైలజ డిమాండ్ చేశారు. బుధవారం అంగన్వాడీల 10వరోజు నిరవధిక సమ్మెలో చెవిలో పువ్వులతో వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గండి శైలజ మాట్లాడుతూ పది రోజుల నుండి సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నేరచ్చినట్టు ఉండడం సరికాదని తక్షణమే అంగన్వాడీల జాయింట్ యాక్షన్ కమిటీతో చర్చలు జరిపి మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి కనీస వేతన చట్టం జీవో ప్రకారం 26 వేల రూపాయల వేతనం అందజేయాలని, తెలంగాణ రాష్ట్ర సాధనలో అంగన్వాడీలు సమ్మె చేస్తూ అంగన్వాడీ కార్యాలయాలు బంద్ పెట్టి సమ్మెలో పాల్గొన్నప్పుడు లేని తప్పు మా సమస్యల పరిష్కారం కోసం మేము నిలవధిక సమ్మె చేస్తే తప్పు పట్టడం ఏమిటి అని ప్రశ్నించారు. అంగన్వాడీలకు అధిక పని భారం మోపుతూ ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా మేము సమ్మెలో ఉంటే ప్రజాప్రతినిధులు అధికారులు బెదిరింపులకు గురి చేయడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల జాయింట్ యాక్షన్ కమిటీ తో చర్చలు జరిపి మా డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేసి నిరసనలతో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు సుకన్య, మంజుల, ఝాన్సీ, శైలజ, సరళ, లలిత, సాంబలక్ష్మి, పద్మారాణి, ప్రమీల, మనోదర, సైదాబీ, సురేఖ, సంధ్యారాణి, రాజేశ్వరి, యాకలక్ష్మి, రేణుక, రావనసమ్మ

# కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

- ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు రాపోలు యాకయ్య
- కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్..



**శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండల గ్రామంలోని రాపోలు యాకయ్య వృద్ధాప్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి, టీపిసిసి సభ్యురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్ద సాని సురేష్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. వారు వారి కుటుంబానికి ఏటువంటి కష్టం వచ్చిన కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు .

ఈ కార్యక్రమంలో పెద్ద వంగర గ్రామ అధ్యక్షులు గద్దల ఉప్పలయ్య , యాక్టివ్ అధ్యక్షుడు ముద్దసాని రవి , మండల సీనియర్ నాయకుడు దుంపల శ్యామ్ , రాపోలు సత్తయ్య , రాపోలు శ్రీనివాస్ , దుండే యాకయ్య , రాము , సంబయ్య , శంభయ్య , చిలుక దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి..

- అర్ధాంతరంగా ఆగిపోయిన చాకలివాగు బ్రిడ్జి పునఃశంకుస్థాపన..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :** అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పెద్దపీట వేశారు. బుధవారం సుమారు 15.6 కోట్ల రూపాయలు హెచ్ఎండిఏ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ చెక్ పోస్ట్ నుండి సాగర్ రోడ్డు వెళ్లే దారిలో చెన్నవాగు బ్రిడ్జ్ అర్ధాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జ్ పనులకు 5.45 కోట్లతో రూ. నిధులతో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి బుధవారం పునఃశంకుస్థాపన చేశారు. విజయవాడ జాతీయ రహదారి పై పెద్ద అంబర్పేట్ నుండి పసుమాముల వరకు 4.50 లక్షల రూ. బీటి డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. తట్టిన్నారంలో పలు కాలనీలలో నిర్మించనున్న 1.31 లక్షల రూ. నిధులతో నిర్మించనున్న సిసి రోడ్లు వర్ధనీటి కాలువల పనులకు మంచిరెడ్డి కిషన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కుంట్లూరు 24వ వార్డు వెంకటేశ్వర కాలనీలో 1.31 లక్షల రూ. నిదురతో నిర్మించనున్న సిసి రోడ్లు వరద నీటి కాలువ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి, వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ సిద్ధాంకి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు కో ఆప్షన్ నెంబర్లు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం 24వ వార్డు కౌన్సిలర్ కందాడ అనుపమ సుప్రసేనారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. మున్సిపల్ అధికారులు ప్రోటోకాల్ ప్రకారం శిలాఫలకంపై పేరు లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.

# వలిగొండలో క్రీడ పోటీలకు బాల బాలికల ఎంపిక




**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తేదీ 22- 9- 2023 శుక్రవారం రోజున స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాలల క్రీడలు 17 సంవత్సరముల బాల, బాలికలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడలలో టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ నిర్వహించబడును మరియు 23వ తారీకు శనివారం రోజున 14 సంవత్సరముల బాల, బాలికలకు కబడ్డీ , ఖో ఖో, వాలీబాల్ క్రీడలలో టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ నిర్వహించబడును. ఈ క్రీడలలో పాల్గొనే బాల, బాలికలు వాళ్ళు చదువుతున్న పాఠశాల నుండి తప్పనిసరిగా పుట్టిన తేదీ ధ్రువీకరణ (బోనాఫైడ్) తీసుకొని ఉదయం 9:30 గంటలకు పాఠశాల ఆవరణలో హాజరు కాగలరు. ఈ క్రీడలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనవచ్చును మరిన్ని వివరాలకు గంజి చండీదాస్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ 99 486 40071 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోగలరు.

# మండలంలోని పలు గ్రామాల వినాయకుని దర్శించుకున్న హతిరం నాయక్

**శుభ తెలంగాణ :**సూర్య తండా చంద్రు తండా గోపతండ రాజు తండా వినాయక మండపాలలో దర్శించుకున్న

గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి. హథిరామ్ నాయక్ టేకులపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో వినాయక మండపాలను సందర్శించడం జరిగింది గ్రామ ప్రజలు హృదయ పూర్వకంగా ఆహ్వానం పలికి వినాయకుని పూజా కార్యక్రమం లో పాలుగొని గ్రామస్తులకు తన వంతు సహాయం చేసారు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు పిల్లలు మహిళలు అధిక సంఖ్యలో పాలుగొని కార్యక్రమంను విజయవంతం చేయడం జరిగినది గ్రామపెద్దలు రాములు నాయక్ భద్రు నాయక్ సుమన్ రమేష్ మనకిషన్ రాంజీ రమేష్ సురేష్ నరేష్ హరి సందీప్ ప్రకాష్ తదితరులు పాలుగోన్నారు




# ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థలో... మార్పులు చేపట్టాలి



**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో, ట్రాఫిక్ జామ్ రోజురోజుకు, అంతకంతకు పెరుగుతూ వస్తుంది, ప్రస్తుతం తొర్రూర్ డివిజన్ కేంద్రం మొత్తంలో, మూడు సిగ్నల్ కేంద్రాల ఏర్పాటు చేస్తే, ఇందులో కేవలం రెండు సిగ్నల్ సెంటర్స్ మాత్రమే పని చేస్తున్నాయి, ఒకటి బస్టాండ్ సెంటర్ లోనిది, మహబూబాబాద్ క్రాస్ లో ఉన్న అంబేద్కర్ సెంటర్ వద్ద, ఉన్న రెండు సిగ్నల్స్ మాత్రమే పనిచేస్తున్నాయి, ఈ మూడు సిగ్నల్ కేంద్రాలలో ప్రధానమైనది బస్టాండ్ కేంద్రంలో ఉన్న సిగ్నల్ సెంటర్ కాబట్టి, ఆ సిగ్నల్ పాయింట్ నందు రెడ్ సిగ్నల్ ని, దాదాపు ఒక నిమిషం పాటు ఆన్లో ఉంచితే, గ్రీన్ సిగ్నల్ ,అర, నిమిషం, మాత్రమే వెహికల్ వెళ్లేందుకు సమయాన్ని ఇవ్వడం వల్ల, సిగ్నల్ వద్ద నిలిచి ఉన్న వెహికల్ లో 25% కూడా, పాస్ అవుట్ కాకపోవడంతో వాహనాలన్నీ బారులు తీరవలసి వస్తుంది, దీనికి తోడు , పనికిమాలిన, సహస్ర కాలువలు తోడయ్యాయి, కనీసం గ్రీన్ సిగ్నల్ ని ట్రాఫిక్ పోలీస్ వ్యవస్థ వారు, ఒక నిమిషం పాటు, గ్రీన్ సిగ్నల్ ని ఆన్ లో ఉంచితే వాహనాలు బారులు తీరకుండా వెంట వెంటనే అవుట్ పాసింగ్ అవుతాయని, వాహనదారులు కోరుకుంటున్నారు, తొర్రూరుని మునిసిపాలిటీ కేంద్రంగా మరియు డివిజన్ గా చేసి సుమారు మూడు సంవత్సరాలయినప్పటికీ, రోడ్డు అభివృద్ధి విషయంలో మాత్రం పూర్తిగా విఫలమైన ఆర్ అండ్ బి అధికార యంత్రాంగం , ఇదే కాకుండా, ఇప్పటి వరకు, చాలామంది పత్రికా విలేకరులు ఈ సహస్ర కాలువల ద్వారా జరిగిన అనర్థాల గురించి, ఎన్నో మార్లు పేపర్లలో ప్రచురించిన, రోడ్డు మరమ్మతులకు సంబంధించిన యంత్రాంగం మాత్రం నిద్రమత్తులో ఉండడం చాలా దురదృష్టకరమని ప్రయాణికులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు, ఇప్పటికైనా ట్రాఫిక్ సిగ్నల్ కు సంబంధించి పోలీసు యంత్రాంగం మరియు సహస్ర కాలువల మరమ్మతు సంబంధించి, ఎవరైతే ఉన్నతాధికారులు ఉన్నారో, మున్సిపాలిటీ వారు గానీ ఆర్ అండ్ బి అధికారులు కానీ సహస్ర కాలువల సమస్యల నిర్మూలనకు సంబంధించిన, చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, కోరుకుంటున్నారు, ఎందుకంటే, ప్రధాన రోడ్డు మార్గం అయినా కంటేపాలెం రోడ్డు, కూరగాయల మార్కెట్ నుండి, రామకృష్ణ థియేటర్ కు వెళ్లే మార్గం వరకు , చాలా విపరీతమైన రద్దీ ఉండడం వల్ల ఫుట్పాత్(కాలినడకన) వెళ్లేవారు కనీసం వెళ్లలేని పరిస్థితిలో ఉన్నది అని, గ్రహించి ఇప్పటికైనా పరిష్కారానికి సంబంధించిన మార్గాలు వెతకాలని ప్రజలు, ప్రయాణికులు కోరుకుంటున్నారు..

## కాంగ్రెస్ ఎస్టి సెల్ అధ్యక్షుడిగా జైల్ సింగ్ ఎన్నిక






**డోర్నకల్ శుభ తెలంగాణ :**సీరోల్ మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా ఎన్నికైన రేకుల తండకు చెందిన తేజావత్ జైల్ సింగ్ నియమించారు ఈ మేరకు నియామక పత్రాన్ని టీపీసీసీ రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ మాలోత్ నెహ్రూ నాయక్ చేతుల మీదగా అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ గా నాపై బాధ్యతగా ఇచ్చిన రాబోయే ఎన్నికలలో సీరోల్ మండలం లో ప్రతి గ్రామం తిరిగి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ కార్డులను ప్రజలలో తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని తెలిపారు

## కచ్చీరు భూమి.. కబ్జా నుంచి కాపాడాలి

- మున్సిపల్ కమిషనర్ కు వినతి
- 3వ వార్డు కౌన్సిలర్ బండమీది మల్లేశం



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగోజిగూడెం గ్రామ పరిధిలోని కచ్చీరు భూమిని కబ్జా నుంచి కాపాడాలని కోరుతూ 3వ వార్డు కౌన్సిలర్ బండమీది మల్లేశం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. లింగోజిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో వందల సంవత్సరాల నుంచి కచేరి భూమి ప్రజల అవసరాలకు అనువైనదిగా ఉండేదని పేర్కొన్నారు. కానీ గతంలో గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన ఓ వ్యక్తి దాదాపు 600గజాల కచ్చిర్ భూమిని ఆక్రమించి ఇల్లు, ప్రహరీ గోడ నిర్మించారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కబ్జాకు గురైన, ఇల్లు ప్రహరీ గోడ నిర్మించిన భూమిపై దర్యాప్తు చేసి, మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోవాలని, ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. గ్రామం మధ్యలో అత్యంత విలువైన భూమిని కబ్జా చేసి ఇల్లు నిర్మించుకున్న మాజీ ప్రజాప్రతినిధిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వలంతా సతీష్ గౌడ్, పిల్ల మల్లేష్, సిహెచ్ నవీన్ కుమార్, యు.స్వామి, ఎం.సతీష్ తదితరులున్నారు.

# మహిళలు పారిశ్రామికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- మహిళలు బాగుపడితేనే దేశం, రాష్ట్రం, కుటుంబం, సమాజం బాగుపడుతుంది
- అందుకే పైలట్ ప్రాజెక్టుగా పాలకుర్తిలో కుట్టు శిక్షణ
- శిక్షణ పూర్తి చేసుకున్న వాళ్ళందరికీ ఉపాధి, ఉద్యోగావకాశాలు
- ఎర్రబెల్లి ట్రస్టు, మరికొందరి సహకారంతో మిగతావాళ్ళందరికీ శిక్షణ
- మహిళలు సైనికుల్లా తయారు అవ్వాలి
- మీకు సాయంగా నిలిచిన కెసిఆర్ కు, నాకు మీరంతా అండగా నిలవాలి
- కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న పెద్దవంగర, తొర్రూరు, రాయపర్తి మండలాల మహిళలకు తొర్రూరులో సర్టిఫికేట్లు, కుట్టు మిషన్లు పంపిణీ చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**మహిళలు పారిశ్రామికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. మహిళలు బాగుపడితేనే దేశం, రాష్ట్రం, కుటుంబం, సమాజం బాగుపడుతుంది. అందుకే సిఎం కెసిఆర్ ను ఒప్పించి, పైలట్ ప్రాజెక్టుగా పాలకుర్తి నియోజకవర్గంలో ఉచిత కుట్టు శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాను. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వాళ్ళందరికీ ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాను. ఎర్రబెల్లి ట్రస్టు, మరికొందరి సహకారంతో మిగతావాళ్ళందరికీ శిక్షణ ఇప్పిస్తున్నాను. మహిళలు సైనికుల్లా తయారు అవ్వాలి. మీకు సాయంగా నిలిచిన కెసిఆర్ కు, నాకు మీరంతా అండగా నిలవాలి. అంటూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మహిళలకు పిలుపునిచ్చారు. కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న పెద్దవంగర, తొర్రూరు, రాయపర్తి మండలాల మహిళలకు తొర్రూరులో సర్టిఫికేట్లు, కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మంత్రి, మహిళలనుద్దేశించి మాట్లాడారు.

మహిళలు ఆర్థికంగా బలపడి, బాగు పడితేనే కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం బాగు పడుతుంది. మహిళల సామాజిక, ఆర్థిక పరిస్థితులు బాగా తెలుసు. అనాదిగా మహిళలు పడుతున్న ఇబ్బందులు నా కళ్ళారా చూసిన. అందుకే నేను కుట్టు శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాను. 5 కోట్ల 10 లక్షల రూపాయలతో ఈ కార్యక్రమాన్ని పాలకుర్తిలో ప్రయోగాత్మకంగా చేపట్టిన. మొత్తం 10 వేల మందికి శిక్షణ ఇవ్వటం నా లక్ష్యం. మొదటి విడతగా 3వేల మందికి శిక్షణ ఇస్తున్నాం. శిక్షణ పూర్తిచేసుకున్న వారికి కుట్టు మిషన్లు, సర్టిఫికేట్లు పంపిణీ చేస్తున్నాను. అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వివరించారు.

సీఎం గారిని ఒప్పించి, ఒక్క పాలకుర్తి నియోజకవర్గంలో మాత్రమే ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టాం. ఒక్కో గ్రామంలో 100 మంది మహిళలు శిక్షణ తీసుకోవాలి. శిక్షణ పూర్తి అయిన వాళ్లకు ఈ జూలై నుండి వరంగల్ టెక్స్టైల్ పార్క్ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాను. ఈ మేరకు ఇప్పటికే వరంగల్ మెగా టెక్స్టైల్ పార్క్ కు చెందిన పారిశ్రామికవేత్తలతో మాట్లాడాను. వారి ద్వారా మంచి మంచి అవకాశాలు వస్తాయి. ఉద్యోగాలకు వెళ్ళడం ఇష్టం లేని వాళ్ళకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. వరసగా అందరికీ శిక్షణ ఇచ్చే బాధ్యత నాది. ప్రభుత్వ శిక్షణ పూర్తి అయిన చోట్ల ఎర్రబెల్లి ట్రస్టు, ఇతర దాతల సహకారంతో శిక్షణను కొనసాగిస్తున్నాను. ప్రస్తుతం కే.నరసింహ రెడ్డి (కే.ఎన్.ఆర్ కంపనీ) ద్వారా మరియు శ్రీ గౌతమ్ జైన్ గారు, ఫోకర్ణ గ్రానైట్స్ ప్రైవేటు లిమిటెడ్ గారు సి.యస్. ఆర్ ఫండ్ సమకూర్చటం జరిగిందని మంత్రి అన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా చేస్తాను. మహిళలు సైనికుల్లా తయారు అవ్వాలి. ఇచ్చిన మాట మీద నిలబడే మంచి మనుషులు మహిళలు. మీ కోసం నేను ఇదంతా చేస్తున్నాను. నా కోసం, సీఎం కెసిఆర్ కోసం మీరు నిలబడాలి. మీకు ఇంతగా చేస్తున్న ప్రభుత్వానికి, కెసిఆర్ కు అండగా నిలవాలి. కెసిఆర్ ను, నన్ను, ప్రభుత్వాన్ని విమర్శించే వాళ్లకు మహిళలే ముందుండి బుద్ధి చెప్పాలి. పిచ్చి పిచ్చిగా మాట్లాడే వాళ్ళను ఎదురించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు.

మీకు, మీ కుటుంబ సభ్యుల్లో మిగతా వాళ్ళకి కూడా ఉపాధి కల్పిస్తాం. ఆ విధంగా ఆలోచన చేస్తున్నాను. నన్ను గెలిపించిన మీ రుణం తీర్చుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. శిక్షణ తీసుకున్న మహిళలతో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వాళ్ళందరినీ ఒక్కొక్కరిని కలుస్తూ, వారితో ఫోటోలు దిగారు.

కాగా,
ఇప్పటివరకు పాలకుర్తి నియోజకవర్గంలోని 6 మండలాలలో 33 సెంటర్లు ఏర్పాటు చేసి, 3వేల 861 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

మండలాల వారిగా లబ్ధిదారుల వివరాలు

- తొర్రూర్ మండలంలో 605 మందికి శిక్షణ
- తొర్రూర్ మునిసిపాలిటిలో200 మందికి శిక్షణ
- రాయపర్తి మండలంలో 798 మందికి శిక్షణ
- పెద్దవంగర మండలంలో 404 మందికి శిక్షణ
- పాలకుర్తి మండలంలో 753 మందికి శిక్షణ
- దేవరుప్పుల మండలంలో 702 మందికి శిక్షణ
- కొడకండ్ల మండలంలో 399 మందికి శిక్షణ
- మొత్తం నియోజకవర్గంలో 3 వేల 861 మందికి శిక్షణ పూర్తి చేయడం జరిగింది.

**ఈ రోజు తొర్రూరులో పంపిణీ చేసిన కుట్టు మిషన్ల వివరాలు**

- ఈ రోజు తొర్రూర్ మండలంలో 200
- తొర్రూర్ మునిసిపాలిటీ లో 100
- పెద్దవంగర మండలంలో 210
- రాయపర్తి మండలంలో 300
- మొత్తం ఈ రోజు 810 కుట్టు మిషన్ ల పంపిణి చేయడం జరిగింది.
- మిగిలిన పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మూడు మండలాలకు తేది: 22.9.2023 రోజున కుట్టు మిషన్ ల పంపిణి చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు.

ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి సోనియమ్మకు కృతజ్ఞత చాటుదాం



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి, కేసీ తండాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల సమన్వయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

సమావేశంలో తుక్కుగూడ బహిరంగ సభలో సోనియాగాంధీ ప్రకటించిన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువవికాసం, చేయూత ఆరు హామీల కాంగ్రెస్ గ్యారెంటీ కార్డును ఆ నాయకులు విడుదల చేసి కార్యకర్తలకు వివరించారు. వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు మాట్లాడుతూ..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి దిశగా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అన్నారు. కార్యకర్తలు ఆరు హామీల పథకాల ఆవశ్యకతను ప్రజల్లో కి విస్తృతంగా తీసుకెళ్లి వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, మహిళా సీనియర్ నాయకురాలు అమృత సాగర్, ఎంపీటీసీ కొర్ర జ్యోతి అరవింద్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ పఠాన్, అక్బర్ తదితరులు ఉన్నారు.

# విఘ్నాలను తొలగించే దేవుడు వినాయకుడు

ప్రత్యేక పూజలలో పాల్గొన్న వడ్డేమాన్ నరేష్



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో శ్రీ బంగారు మైసమ్మ రజక సంఘం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున రజక సంఘం కుల సభ్యుడైన వడ్డేమాన్ నరేష్ తమ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలో పాల్గొని గణపతికి ఉండ్రాళ్ళ పాయసంతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డేమాన్ నరేష్ మాట్లాడుతూ ఈ వినాయక నవరాత్రులోత్సవ కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వర్తించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు యూత్ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం





- సీఎం కేసీఆర్ కృషితోనే గ్రామాలకు మహర్దశ
- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కనీ.. వినీ.. ఎరగని రీతిలో గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం, పీపల్ పహాడ్ గ్రామాలను బుధవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లోని వీధులన్నీ కలియతిరిగారు. ప్రజలు, మహిళలు, వృద్ధులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లను పరిశీలించారు.సీసీ రోడ్లు, డ్రైనేజీ లు అవసరమైన చోట్లను గుర్తించారు. కొయ్యలగూడెం లోని ఒక చిన్న హొటల్ లో కార్యకర్తలతో కలిసి టిఫిన్ చేసి,టీ సేవించారు.

కొయ్యలగూడెం, పీపల్ పహాడ్ గ్రామాలకు చెంది ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. నిరుపేద మహిళలకు రూ.10వేల చొప్పున ఆర్థిక సాయంను ఆయన చేతుల మీదుగా అందజేశారు. గ్రామంలోని నేతన్నలను కలిసి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన వినాయక విగ్రహాల వద్ద పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, గణనాధుని కృప నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో మారుమూల గ్రామాలు సైతం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు.

ఉప ఎన్నికల నాటికి మునుగోడులో అభివృద్ధి ఆగిపోయిందని, తాను గెలిచిన నాటి నుంచి అభివృద్ధి శరవేగంగా ఊపందుకుందన్నారు. మునుగోడు నియోజకవర్గంపై సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డిలు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు .ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, సర్పంచ్ లు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, గుర్రం కొండల్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కాటి నిరంజన్ గౌడ్, మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ, పీపల్ పహాడ్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండ యాదగిరి, ఉప సర్పంచ్ నళ్ళంకి రాఘవేంద్ర గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మెట్టు మహేశ్వర్ రెడ్డి, ఆలయ చైర్మన్ వినుకొండ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎర్ర అంజయ్య, వార్డు సభ్యులు ఎర్ర గోపాల్, వలిగొండ కళ్యాణి రవి, చీర్కె నిర్మలా పాపిరెడ్డి, నళ్ళంకి మాధవి మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు బోనస్ లో అవినీతి అవకతవకలు.

- బాధ్యులైన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి:సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కమిటీ సభ్యులు అచ్చన.




**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**తునికాకు డబ్బుల పంపిణీ జరిగిన అవినీతి అవకతలను వెంటనే పరిష్కరించాలని 2016 నుండి 2022 వరకు తునికాకు బోనస్ డబ్బులు అర్హులైన వారందరికీ చెల్లించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ, గూడూరు, గంగారం, మండలాల సబ్ డివిజన్ కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కమిటీ ఆధ్వర్యంలో తునికాకు బోనస్ డబ్బుల పంపిణీ విషయంలో ఫారెస్ట్ అధికారుల బాధ్యత వహిత్యత పై శాఖపరమైన చర్యలు తీసుకొని ఆకు సేకరించిన ప్రతి కుటుంబానికీ తునికాకు బోనస్ డబ్బులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం నుండి భారీ ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్ గారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ నాయకులు కొట్టం అచ్చన్న. జోగ రణధీర్ లు మాట్లాడుతూ గూడూరు మండలంలోని వివిధ గ్రామాలలో వేసవికాలంలో వ్యవసాయ పంటగా భావించే తునికాకు ప్రతి సంవత్సరం ప్రజలు సేకరిస్తున్నారు. అందులో భాగంగా తునికాకు బోనస్ డబ్బులు ఆకు సేకరించిన కూలీలకు రావాల్సి ఉంది. 2023 సంవత్సరంలో తునికాకు బోనస్ డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం 2016 నుండి 2022 సంవత్సరం వరకు విడుదల చేశారు. అట్టి బోనస్ డబ్బులు తునికాకు సేకరణ చేపట్టిన ప్రజలకు ఇంతవరకు అందలేదు. ఒకవేళ అందినా గ్రామానికి ముగ్గురు నలుగురు చొప్పున వచ్చినాయి. మిగతా వారికి ఇంతవరకు రాలేదు ఫారెస్ట్ వాళ్ళు ఆకు సేకరించిన కూలీల వివరాలు తమ వద్ద లేవంటూ బాధ్యతరహితంగా వ్యవహరిస్తున్నారు.కల్లేదారులు, ఫైరవీకారులు ఫారెస్టు అధికారులు కుమ్మక్కై కూలీలకు రావాల్సిన బోనస్ డబ్బులను కాజేశారు. సీతానగరం,మచ్చర్ల, మట్టెవాడ తదితర గ్రామాలలో కొంతమందికి లక్షలలో బోనస్ డబ్బులు రావడం అనుమానాలకు దారి తీస్తుందని అధికారులు స్పందించి వెంటనే తుంకాకు బోనస్ డబ్బులు ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని బాధ్యతారహితంగా వ్యవహరించిన ఫారెస్ట్ వాళ్లపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ గూడూరు గంగారం మండలాల సబ్ డివిజన్ కమిటీ డిమాండ్ చేస్తుందిఅని వారు అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో గజ్జి లింగన్న. ఈ శ్రీశైలం. జీవన్. ముయ్యబోయిన భద్రక్క జోగ వీరస్వామి. కొట్టం వజ్జయ్య వాసం భద్రయ్య సాంబరాజు కొట్టం సరిత వీరలక్ష్మి కమల సునీత రాజేశ్వరి వెంకటలక్ష్మి ప్రమీల తదితరులు ఉన్నారు.

# అమ్మోరు తోట కాలనీలో ఘనంగా గణనాథుడి పూజలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన వార్డ్ మెంబర్ తెల్లగమళ్ళ అనిత రవీందర్





**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ** :వినాయక నవరాత్రులు పురస్కరించుకొని యాచారం మండలం నందివనపర్తి గ్రామంలోని అమ్మోరు తోట కాలనీలో బుధవారం గణనాథుడు పూజలో భాగంగా వార్డ్ మెంబర్ తెల్లగమళ్ళ అనిత రవీందర్ కుటుంబ సభ్యులతో కలిసి గణేశుడి ప్రాణ ప్రతిష్ఠ, కలశ పూజలు నిర్వహించారు. అలాగే కాలనీలోని ఈ సంవత్సరం వినాయకుడిని విగ్రహాన్ని బహుకరించారు. పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఏకదంతుడి ఆశీర్వాదంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించారు.స్వామి వారికి భక్తి శ్రద్దలతో భజన కార్యక్రమాలు చేసారు.ఆ విగ్నేశ్వరుడు ప్రజల జీవితాల్లో ఎదుర్కొంటున్న అన్ని విఘ్నాల నుండి విముక్తి కలిగించాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ దయాకర్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీశైలం ,సాహెద్ , కాలనీ పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పార్లమెంట్ లో ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ** :పీడిత వర్గాల ఆశాజ్యోతి మహాజననేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు ప్రదీప్ గౌడ్ మాదిగ ,రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనొల్ల నరసింహ మాదిగ, ఇబ్రహీంపట్నం ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ కొమ్ము మహేష్ మాదిగ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో ఈ పార్లమెంట్ సమావేశాలలో ఏ బి సి డి వర్గీకరణకై సాధనకై మహా దీక్షలు ఉధృతం చేశారు .ఈ పార్లమెంట్ సమావేశాలలో ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టుకుంటే రాబోయే ఎన్నికలలో మాదిగల మరియు మాదిగ ఉపకులాల అగ్రహానికి బిజెపి ప్రభుత్వం పతనం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ మండల ఇంచార్జ్ పంది సతీష్ కుమార్ మాదిగ, ఏర్పుల రంగయ్య మాదిగ ,రాజు మాదిగ ,మల్లేష్ మాదిగ,అనిల్ మాదిగ, కుమార్ మాదిగ శ్రీనివాసులు మాదిగ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన.

- బాలికల, బాలుర ఆశ్రమ హైస్కూల్స్, వసతి గృహాలు తనిఖీలు.
- ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ స్థల పరిశీలన.
- కమ్యూనిటి హెల్త్ సెంటర్ లో సందర్శన.
- వసతుల కల్పనలో సిబ్బంది నిర్లక్ష్యం.
- పరిశుభ్రం లేని చోట ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకొని ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఉద్బోధన చేశారు.బుధవారం కలెక్టర్ గూడూరు మండలంలో విస్తృతంగా పర్యటించి బాలికల, బాలుర ఆశ్రమ హైస్కూల్స్, వసతి గృహాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ స్థల పరిశీలన, కమ్యూనిటి హెల్త్ సెంటర్ ను సంబంధిత అధికారులతో సందర్శించి పరిశీలించారు.

**పరిశుభ్రత పై ఆగ్రహం: కలెక్టర్ శశాంక్.**

ముందుగా ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ హైస్కూల్ ను సందర్శించి పరిశుభ్రత పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇటువంటి పరిస్థితులు ఉంటే రోగాలు ఎందుకు రావని ప్రశ్నించారు. నిధులు సక్రమ మార్గంలో వినియోగించడం లేదని క్షేత్ర స్థాయి తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భోజన వసతి సౌకర్యాలు మెరుగుపరిచేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను చేపట్టాలన్నారు. స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. సక్రమంగా నమోదులు లేకపోవడం తో అధికారులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

మండల కేంద్రంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి కేటాయించిన 8.20 ఎకరాలను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు.

అనంతరం ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ హై స్కూల్ వసతి గృహాన్ని సందర్శించారు. 10 లక్షలతో చేపట్టిన పనులను పర్యవేక్షించారు. నిధులు సక్రమంగా వినియోగించాలని, చేపట్టిన పనులు కన్పించాలన్నారు.

**కమ్యూనిటి హాస్పిటల్ ను సందర్శన.**

రోగులకు కల్పించాల్సిన వసతుల కల్పనలో సిబ్బంది నిర్లక్ష్యం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తీరును మార్చుకోకపోతే చర్యలు తప్పవన్నారు.

తదనంతరం గర్భిణి మహిళలకు న్యుట్రీషియన్ కిట్లను జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ వెంకట రాములు తో కలిసి కలెక్టర్ పంపిణీ చేశారు.

ఈ పర్యటనలో తహశీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీఓ రోజారాణి, బొద్దుగొండ సర్పంచ్ లక్ష్మణ్ రావు, జిల్లా కో.ఆప్షన్ సభ్యులు ఖాసీం, సహాయ గిరిజన సంక్షేమ అధికారి సత్యవతి, ప్రధానోపాధ్యాయులు సాయిబాబా గూడూరు సర్పంచ్ సునావత్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టీవీ 9 ఛానెల్ ను బ్యాన్ చేయాలి

ముదిగొండ మొగులయ్య



**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల కేంద్రంలో టీవీ9 చేపట్టిన సి ఓటర్ సర్వేలో భాగంగా పార్టీలపై ప్రజల యొక్క ఒపీనియన్ ను తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా నిర్వహించదలచినటువంటి సర్వేలో టీవీ9 టీవీ9 రూపొందించిన ప్రశ్న సరళిలో వివిధ అగ్రకుల పార్టీల పేర్లను ప్రస్తావిస్తూ అనేక రకమైన ప్రశ్నలపై ప్రజల ఒపీనియన్ ను తీసుకుంటున్నారు కానీ బహుజనుల కోసం నిర్మాణమైనటువంటి ప్రధాన పార్టీ జాతీయ హోదా కలిగినటువంటి బహుజన్ సమాజ్ పార్టీ పేరును ప్రస్తావించకుండా బహుజనులను తీవ్రంగా అవమానంకు గురి చేస్తున్నటువంటి అగ్రకుల టీవీ9 ఛానల్ ను హాలో తెలంగాణ పల్లెల్లోకి బహుజనుల వాడల్లోకి రాకుండా తరిమివేయాలి అని ఈరోజు బహుజన్ సమాజ్ చింతపల్లి మండల పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బహుజన్ సమాజ్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య మాట్లాడుతూ 90శాతం ఉన్నటువంటి బహుజన కులాలకు ప్రధాన పార్టీ అయినా బహుజన్ సమాజ్ పార్టీని సర్వేలో భాగంగా తీవ్రంగా అవమానం గురిచేసినటువంటి టీవీ9 అగ్రకుల ఛానల్ ను బహుజన సమాజం బ్యాన్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఉపాధ్యక్షులు వారాల ఆంజనేయులు యాదవ్, తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ భావండ్లపల్లి, చెన్నయ్య దేవరకొండ నియోజకవర్గం బిఎస్పి ప్రధాన కార్యదర్శి గాలి ప్రకాష్, అనాజ్పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీకాంత్ చింతపల్లి బివిఎఫ్ మధు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి



**శుభ తెలంగాణ :** చింతపల్లి మండలం లో ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది

అదుపు తప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు. ప్రమాదంలో ఐదుగురు మృతి,చెందాగా ఇద్దరికి గాయాలయ్యాయి ..

చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామ సమీపంలో గురువారం కొండ మల్లేపల్లి నుండి చింతపల్లి వైపు వెళు_న్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది...

ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై హైదరాబాదు నుండి స్వగ్రామమైన అక్కంపల్లి గ్రామానికి బైక్ పై వస్తున్న భార్యాభర్తలు మరియు వారి కొడుకు ఉండగా అందులో తండ్రి మద్దిమడుగు ప్రసాద్, కొడుకు అవినాష్ అక్కడికక్కడే మృతి చెందగా ప్రసాద్ భార్య పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందింది....

కారులో చింతపల్లి మండలం కుర్మపల్లి నుండి కొండమల్లేపల్లిలోని ఓ పాఠశాలలో సర్టిఫికెట్ల కోసం వచ్చి తిరిగి నలుగురు స్నేహితులతో కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

కారులో ప్రయాణస్తున్న వారిలో తీవ్ర గాయాలయిన వారిలో కారు డ్రైవర్ మణిపాల్ దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ , వనం మల్లికార్జున్ మాల్ పీపుల్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు మిగతా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

ఘటన స్థలాన్ని ఎస్ ఐ సతీష్ రెడ్డి, నాంపల్లి సర్కిల్ సి ఐ నవీన్ కుమార్, దేవరకొండ డీ ఎస్ పి గిరి బాబు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్టు చింతపల్లి ఎస్ ఐ సతీష్ రెడ్డి తెలిపారు..

# మండలంలోని పలు గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**శుభ తెలంగాణ :**టేకులపల్లి మండల పరిధిలోని రామాలయ టెంపుల్ నందు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు అనంతరం టేకులపల్లి మండలంలోని పలు గ్రామపంచాయతీలలో సీసీ రోడ్లు , బీటీ రోడ్ల ప్రారంభ అభివృద్ధి పనులు శంకుస్థాపన చేశారు వాటిలో 9వ మైలు తండా పంచాయతీ మద్రాస్ తండా గ్రామపంచాయతీ కొత్త తండా గ్రామపంచాయతీ

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 4 కోట్ల 50 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు మరియు బిటి రోడ్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు గౌరవ ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఘనంగా చేసుకున్నామన్నారు... తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమని, గ్రామాల అభివృద్దే ధ్యేయంగా అధిక నిధులు విడుదల చేశారన్నారు. గ్రామాల్లో చేపట్టిన పల్లె పకృతి వనం, డంపింగ్ యార్డ్, రైతువేదికల వల్ల గ్రామాల రూపురేఖలు మారిపోయాయని గ్రామాలలో 100% సిసి, బిటి రోడ్లు పూర్తయాయ్యన్నారు

ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఎంపీపీ భూక్య రాధా, ఇల్లందు మండల జడ్పిటిసి ఉమాదేవి, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, జిల్లా నాయకులు బానోత్ రామా నాయక్, కంబంపాటి చంద్రశేఖర్ రావు,మండల అధికార ప్రతినిధి బానోత్ కిషన్ నాయక్, రైతు బందు సమితి అధ్యక్షులు లక్కినేని శ్యామ్,ఎంపీటీసీ జాలాది అప్పారావు, దళపతి శ్రీనివాసరావు, భూక్య పాపా నాయక్, మాలోత్ రాజేందర్,జరుపుల బిచ్చా,కాలే ప్రసాద్ రావు,బానోత్ కృష్ణ,ఉండేటి బసవయ్య, అనంతుల శ్రీను, జాటోత్ నరేష్, బానోత్ రవి,జరుపుల రాజు,,జరుపుల లచ్చు, బానోత్ రవీందర్, జరుపుల సుందర్,దరావత్ బాలాజీ,గుగులోతు కృష్ణ, బుక్య చందర్, సపావత్ రాజేష్,,కుమ్మరి కిరణ్, ముచ్చ జయరాజు, కొట్టే సురేష్ తదితరులు పాల్గొన్నార

# మహిళా బిల్లును స్వాగతిస్తూ నరేంద్ర మోడీకి పాలాభిషేకం



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు కంబాలపల్లి శ్వేతా రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లును స్వాగతిస్తూ నరేంద్ర మోడీ ఫోటో కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్వేతా రెడ్డి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఆగినటువంటి బిల్లుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేయడం జరిగింది. దేశంలోని మహిళలందరికీ ఈ చట్టం ద్వారా సరైన అవకాశం లభించిందని చట్టసభల్లో మహిళల ప్రాతినిథ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి, నాయిని సత్య నారాయణ, జక్క రవీందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీశైలం, మహేందర్, శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ సీట్ సాధించిన విద్యార్థికి సత్కారం

సన్మానించిన ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్



**ఇబ్రహీంపట్నం ,శుభ తెలంగాణ :** దేశ వ్యాప్తంగా నిర్వహించే మెడికల్ (యం.బి.బి.యస్.) పోటీ పరీక్ష నీట్ లో ఆరుట్ల గ్రామానికి చెందిన పిడుగు సింధు అనే బీద విద్యార్థినికి మెడికల్ సీటు కేటాయించ బడింది. దిన కూలీ పని చేస్తున్న పిడుగు సత్య నారాయణ

కూతురు పిడుగు సింధు ముదిరాజ్ కు ఏప్రిల్ 2021 సం. లో ఆరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పరీక్షల్లో క్లాస్ టాపర్ గా నిలిచిందనీ, నీట్ పోటీ పరీక్షలో మెడికల్ సీటు పొందడం అభినంద నీయమని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సింధును స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ పాండాలా జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ లు అనంగల్ల. యాదయ్య, మోహన్ నాయక్ వార్డు సభ్యులు శివ కుమార్, హై స్కూల్ స్కూల్ చైర్మన్ నూకం రాజు, మోడల్ స్కూల్ చైర్మన్ నూతన గంటి శేఖర్, గ్రామ పెద్దలు గుడ్డిమల్లి, చంద్రయ్య, మెందు వెంకట్ రెడ్డి, కావలి దర్శన్, యాదగిరి రెడ్డి, అనిల్ రాజు మద్దెల రాజు యువకులు వస్పురి కుమార్, ఎండీ ఆస్సు పాండాలా శ్రీను, బత్తుల రాజు, పిడుగు శివ పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com